YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
Vol. 1 Issue. 3 February -2025 ISSN No. Applied



# భారత దేశ విద్య చరిత్ర ప్రాచీన కాలం నుండి నేటి వరకు



**సంగెపు కావ్య**
I Bcom
డా. ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల
మైలవరం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

## 1.0. ఉపోద్ఘాతం:

సమాజంలో మిగిలిన అన్ని రంగాలతో పాటు విద్య రంగానికి కూడా ఒక చరిత్ర పరిణామ క్రమం కలిగి ఉంది. ఆయా చరిత్రక దేశాలలో దానిలో వచ్చిన మార్పులు చేర్పుల వెనుక సామాజిక ప్రభావం పాలనా వ్యవస్థ ప్రయోజనాలు ఉంటాయి. ప్రపంచంలోని ప్రాచీన నాగరికతలలో ఒకటైన భారత దేశానికి ఈ మాట మరింతగా విద్యారంగంపై విస్తృతంగా అధ్యయనం చేసిన రచయిత, విద్యావేత్త శ్రీ కొమ్మారెడ్డి గారు స్వాతంత్రం భారతదేశానికి చరిత్రకంగా సంక్రమించిన విద్యావ్యవస్థను తర్వాత వచ్చిన మార్పులను సోదాహరణంగా విశ్లేషిస్తూ చేసిన రచన ఇది. భారతదేశంలో విద్య వ్యవస్థ చరిత్రను తెలుసుకోవడానికి, విద్యా విధానాలు విద్యాకమిషన్లు విద్యావ్యవస్థలో జరిగిన మార్పులు వంటి విషయాలను తెలుసుకోవచ్చు. భారతదేశంలో విద్యావ్యవస్థ చరిత్ర 1930లలో లార్డ్ మెకాలే ఆంగ్ల భాషతో సహా ఆధునిక పాఠశాల వ్యవస్థను భారతదేశానికి తీసుకువచ్చారు.

1968లో భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మొదటి జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించారు. 1976లో విద్యను కేంద్రరాష్ట్రాల ఉమ్మడి జాబితాలలో చేర్చారు. 1975లో అన్ని విశ్వ విద్యాలయాలకు మిశ్రమ లింగ విద్య తప్పనిసరిగా అయింది. 1986లో ప్రధాని రాజీవ్ గాంధీ రెండో జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించారు. పురాతన కాలంలో విద్యను మనిషి మూడవ కన్నుగా భావించారు ఆనాటి విద్య యొక్క చివరి లక్ష్యం ఆత్మ సక్షత్కరంగా, కానీ తక్షణ గమ్యం మాత్రమే తమ అభిరుచులకు శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధి పొంది సమాజానికి తమ వంతు సహాయం చేయడం. విద్య జీవితానికి ప్రయత్నిస్తుందని, అది లేనివాడు గుడ్డివాడితో సమానమని భావించే వాళ్ళు. విద్యను వారు చాలా గౌరవంగా భావించారా. వారి మాటల్లోనే చెప్పాలంటే శ్రీ పురుషులకు విద్య చాలా ముఖ్యమైనది, అది జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది, తల్లిలాగా పోషిస్తుంది తండ్రిలా మార్గదర్శిల నిలుస్తుంది భార్య లాగా సుఖసౌఖ్యలను ప్రసాదిస్తుంది, కీర్తిని సంపాదిస్తుంది, కష్టాలు తొలగిస్తుంది, స్వచ్ఛమైన వ్యక్తిత్వాన్ని ప్రసాదిస్తుంది, పరుగు

దేశంలో ప్రయాణిస్తుంటే మంచి తోడుగా నిలుస్తుంది, కనుకనే దానిని కల్పవృక్షంగా భావిస్తారు. ఇంకాచెప్పాలంటేస్వదేశతేపూజ్యతేరాజావిద్యన్సర్వత్రపూజతేఅనగారాజుతన రాజ్యంలోనే పూజింపబడతాడు కానీ విద్యావంతుడు అన్ని దేశంలోనూ పూజింపబడతాడు

2.0. ప్రాచీన కాలంలోని విద్యావ్యవస్థ ముఖ స్వారూపం :

ఆ కాలంలో గురు శిష్య సంబంధాలు చాలా గొప్పగా ఉండేవి గురువు శిష్యునికి తండ్రిలాగా ఉండేవాడు.

లోపాలు:

1. జడమయమైనది మార్పునకు అవకాశం తక్కువ

2. పాఠ్యాంశాలు కఠినమైనవి

3. క్రమశిక్షణ మరి ఎక్కువ

4. స్త్రీ విద్య ఉన్న తక్కువే

5. పూర్తిగా మతపారమైన విద్య

వ్యక్తిత్వ వికాసం

ఈ కాలంలో నాలుగు స్తంభాలపై ఆధారపడి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేశారు

1. స్వయం గౌరవం, ఆత్మ గౌరవం

2. ఆత్మ విశ్వాసం

3. ఆత్మ సంయమనం

4. యుక్తా యుక్త విచాక్షణ జ్ఞానం

ఈ కాలంలో విద్య తప్పనిసరి అన్ని తరగతుల వారికిని, కొన్ని పాఠ్యాంశములు

1 వ్యాకరణ శాస్త్రము

2. తత్వా శాస్త్రము

3. ఆయుర్వేదము

4. హేతు శాస్త్రము

5. కళలు

6. గణితము

7. ఖగోళము

8. అస్త్ర విద్య

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
Vol. 1 Issue. 3 February -2025 ISSN No. Applied

9. అర్థ శాస్త్రం

10. నాలుగు వేదాలు

11. శిక్ష

12. కల్పము

13. ధర్మము

14. నీమాంశ

15. పురణాలు

మొదలగునవి. ఇప్పటి కాలానికి మల్లె పిల్లలకు రాజు భోగాలు ఉండేవి కావు రాజు కొడుకైన బడుగు బాపడి కుమారుడైన సరే ఒకేలా ఉండాలి. బిక్ష వృత్తి ద్వారా రోజు పొట్టపోసుకోవాలి, కానీ సమాజంలో వీరికి గౌరవం నమెండుగా ఉండేది. ఇంటికి వచ్చిన విద్యార్థికి లేదని చెప్పడం అపచారంగా భావించేవారు. అందరికీ ఉచితంగానే ఉండేది. చదువు అనేది చాలా ముఖ్యమైనది. ఒక సంఘం యొక్క అభివృద్ధి అందులోని ప్రజల విద్య వివేకాలపై ఆధారపడి ఉంటుంది. విద్య వెలుగునిస్తుంది. దీనిని భారతీయ సమాజం ఆది నుండి గుర్తించినది. తొలినాళ్ళనుండి విద్యకు చక్కని ప్రాముఖ్యత ఉన్నది, ఈ వ్యాసంలో మనము వివిధ కాలములలో, వివిధ రోజుల వద్ద భారత దేశంలో విద్యా వ్యవస్థ ఎలా ఉన్నదో పరిశీలిందాము

**3.0. ఉపనిషత్తుల కాలంలో విద్య వ్యవస్థ** :

"ఇక్కడ కూడా పరిస్థితి పూర్వం లాగానే ఉండినది, కాకపోతే కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి, పాఠ్యాంశములు పెరిగినాయి, వైశ్యులు, శుద్రుల, విద్య గురించిన సమాచారము లేదు, విద్య పూర్తిగా మతపరమైనది గానే సాగినది. దీనిని మనం క్రీస్తు పూర్వం 1400 నుండి క్రీస్తుపూర్వం 600 వరకూ గల కాలముగా చెప్పుకొనవచ్చు"**1**.ఈ కాలంలోనే బ్రహ్మణములు, హర్యాణకమ్మలు, ఉపనిషత్తులు వృద్ధిచేయబడినాయి.

**4.0.బౌద్ధ మతం వర్ధిల్లున కాలంలో విద్య వ్యవస్థ:**

బౌద్ధమతము వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో కొన్ని ముఖ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. విద్య గురుకులాల నుండి ఆరమలకు చేరుకున్నది, అనగా గురుకులాల్లో అయితే కేవలం ఒకే ఒక గురువు ఉంటాడు. అతనికి ఇద్దరు ముగ్గురు ప్రధాన శిష్యులు సహాయంగా ఉండేవారు. కానీ బౌద్ధ ఆరమలలో చాలామంది గురువులు ఉండి ఇప్పటి మన విశ్వవిద్యాలయాలలాగ బోధన ఉండేది. ఇప్పుడే ప్రపంచ ప్రాఖ్యత విశ్వవిద్యాలయాలు అయినా నలంద విశ్వవిద్యాలయం, తక్షశిల విశ్వవిద్యాలయంలు వచ్చినాయి.

ఈ కాలంలో మరో రెండు ముఖ్యమైన మార్పులు విద్యాబోధన సంస్కృతం నుండి ప్రజా భాషకు వచ్చినది అయినప్పటికీ సంస్కృతము నాకు తగినంత ప్రాముఖ్యత మాత్రమే ఉండినది, మరొక మార్పు వేదాలకు ప్రధాన గౌరవం లేకుండా పోయినది, మొదటిసారిగా!

**5.0. ముస్లిం పరిపాలకుల పొంత్రములలో విద్య వ్యవస్థ :**

బ్రిటిషు వారి కాలంలోభారత దేశ విద్యవ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చినాయి ముఖ్యముగా రెండు మార్పులు చెప్పుకోవాలి. ఒకటి అప్పటివరకు ఎన్ని మార్పులు జరిగిన భారతదేశంలో విద్యావ్యవస్థ మత ప్రధానమైనది గాని ఉండినది, అయితే హిందూ మతము,లేదా బౌద్ధ మతము లేదా ముస్లిం మతము, కానీ బ్రిటిష్ వారు వచ్చిన తరువాత భౌతిక విద్య ప్రాధాన్యం పెరిగినది, వెదలు చదవడం మానేసి ప్రజలు సైన్సు మొదలగునవి చదవడం మొదలు పెట్టినారు

రెండవ ముఖ్యమైన మార్పు ఇంగ్లీష్ భాషలో విద్య బోధన అప్పటివరకు వివిధ భారతీయ భాషలో విద్య బోధన అప్పటివరకు వివిధ భారతీయ భాషల్లో ముఖ్యముగా సంస్కృతములో లేదా అరబిక్ లేదా ఉర్దూ లలో జరిగే విద్యా బోధన ఇంగ్లీషుభాషలోనికి మార్చబడినది, అంటే మొత్తం మార్చబడినది అని కాదు, కానీ పరిపాలకుల ఆర్థిక సహాయం కేవలం ఇంగ్లీష్ బోధించు పాఠశాలకే ఇవ్వసాగినారు, దానితో ఇంగ్లీషు నాకు ప్రాముఖ్యత పెరిగింది.

బ్రిటిషు వారి విద్యా విధానంలో ఎన్నో కమిటీలు వేసినారు, ఎన్నో సంస్కరణలు తేప్రయత్నించారు, కానీ వారు భారతదేశాన్ని వదిలే సమయానికి దేశంలో అక్షరాస్యత 10% కూడా లేదు. దీనికి కారణం వారు పాటించిన జల్లెడ పద్ధతి లేదా ఫిల్టర్ పద్ధతి. దీని ద్వారా కేవలం పై తరగతి వారికి చదువు చెప్తే వారు క్రింద తరగతి వారికి నేర్పుతారు అని భావించడం జరిగింది. కానీ అది ఆచరణలో పెద్ద ఫెయిల్యూరుగా మిగిలినది

**6.0. నిజాం సంస్థానంలో విద్యావ్యవస్థ:**

నిజం కాలంలోని విద్యావ్యవస్థ గురించి మనకు చాలా ఆధారములు ఉన్నాయి. ముఖ్యముగా చివరినిత్యం కాలం గురించి పి.వి నరసింహారావు గారి ది ఇన్ సైడర్ లేదా లోపలి మనిషి నుండి దసరా ది రంగాచార్య వారి ఆత్మకథ నుండి తెలుస్తున్నదేమిటంటే, ఆ రోజులలో రాజు సహాయం చేసిన విద్య అరబిక్ భాషలో ఉండేదని, లేదా రుద్దు భాషలోనైనా ఉండేదని, తెలుగు భాష ద్వారా విద్య వ్యాప్తికి బొత్తిగా రాజశ్రయం లేదని తెలుస్తున్నది, తర్వాత వచ్చిన గంధాల యొద్యమం వంటి వాటి ద్వారా ఎక్కువ మంది ప్రజల మాతృభాష అయినా తెలుగు ద్వారా విద్యా వ్యాప్తికి ప్రయత్నాలు జరిగినయని తెలుస్తున్నది. స్వాతంత్ర్యయం తరువాత ఈ సంస్థానములలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. చాలా

పల్లెలు పోటీపడి పాఠశాలలు నెలకొల్పినాయి.

**7.0. బరోడా సంస్థానం ;**

ఈ సంస్థానంలోని రాజులు ప్రజలకు ప్రాథమిక (విద్య అనగా ఐదవ తరగతి వరకు) పూర్తి ఉచితం మరియు తప్పనిసరిగా చేశారు, దీనివల్ల స్ఫూర్తి పొందిన గోఖలే మహానుభావుడు ఈ విధానాన్ని భారతదేశము మొత్తం ప్రవేశపెట్టాలని మూడు మార్లు విఫలయత్నాలు చేశాడు

**8.0. ప్రభుత్వ విశ్వవిద్యాలయం** :

ప్రభుత్వ విశ్వవిద్యాలయం ప్రధానంగా ప్రభుత్వ నిధులతో స్థాపించబడిన విశ్వవిద్యాలయం అనగా జాతీయ లేక ఉపజాతీయ ప్రభుత్వ నిధులతో ఈ విశ్వవిద్యాలయం నడపబడుతుంది. ఈ ప్రభుత్వ విశ్వవిద్యాలయం ప్రైవేట్ విశ్వవిద్యాలయానికి అనగా వ్యక్తిగత విశ్వవిద్యాలయానికి వ్యతిరేకమైనది. ప్రభుత్వ విశ్వవిద్యాలయం జాతీయ విశ్వవి ద్యాలయమా కాదా అనేది అది పనిచేసే ప్రాంతీయ స్థాయిని బట్టి ఆధారపడి ఉంటుంది

**భారతదేశం** :

భారతదేశంలో చాలా విశ్వవిద్యాలయాలు, దాదాపుగా అన్ని పరిశోధన సంస్థలు ప్రభుత్వం రంగం లోనివే. కొన్ని ప్రవేట్ అండ గ్రాడ్యుయేట్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ఎక్కువ ఇంజనీరింగ్ కళాశాలలే. అయితే వీటిలో ఎక్కువ భాగం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు అనుబంధం గానే ఉన్నాయి. ఈ ప్రవేట్ పాఠశాలలో కొన్నిటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్షికంగా సహాయం చేస్తాయి. భారతదేశంలో ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో) అనే ఓపెన్ పబ్లిక్ యూనివర్శిటీ కూడా ఉంది. ఇది ఎక్కువగా దూర విద్యను అందిస్తుంది. ఇప్పుడు 40 లక్షల మంది విద్యార్థులతో ఇది విద్యార్థుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయం.

ప్రవేట్ విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ వాటికి పేరులో "విశ్వవిద్యాలయం" అని పెట్టుకునే హక్కు ప్రచారం చేసుకునే హక్కు లేదు. "డీమ్ డ్ టు బి యూనివర్సిటీ" (విశ్వవిద్యాలయంగా పరికనించబడినది) అని మాత్రమే అవి పెట్టుకోగలుగుతారు.

**ఆస్ట్రియా** :

విశ్వవిద్యాలయాలు చాలావరకు ప్రభుత్వ రంగం లోనివే. ఇక్కడి ట్యూషన్ ఫీజులను ప్రభుత్వం నియంత్రిస్తుంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలన్నింటి లోను ఫీజులు ఒకే విధంగా ఉంటాయి. వైద్య విద్యా వంటి కొన్ని చదువులు తప్ప విశ్వవిద్యాలయానికి హాజరు కావడానికి "మెచ్యూరా" అనే పరీక్షలో ఉత్తీర్ణత

సాధించిన ప్రతి ఒక్కరికి ఏ ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో నైనా చేరే హక్కు ఉంది.

**డెన్మార్క్ :**

దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ రంగంలోనివే. వీటికి ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కంటే అధిక గౌరవం ఉంది. డెన్మార్క్ లో విశ్వవిద్యాలయ విద్య ఉచితం .ఫిన్లాండులో విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వ రంగం లోనివే వీటిలో విద్య పూర్తిగా ఉచితం చాలా ఉన్నత విద్య సంస్థలు (విశ్వవిద్యాలయాలు, గ్రాండ్స్ , ఎకో లెస్) ప్రభుత్వ రంగంలోనివే వీటిలో ట్యూషన్ ఫీజులు చాలా తక్కువ ఉంటాయి (సంవత్సరానికి 400). దీనికి వినహాయింపులు హెచ్ ఈ సి స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ వంటి వ్యాపార పాఠశాలలు. కోడ్ డి ఎల్ ఎడ్యుకేషన్ చట్టం లోని ఆర్టికల్ ఎల్731-14 ప్రకారం ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థలను విశ్వవిద్యాలయం అనే పేరుతో పిలవని కూడదు. కానీ కాథలిక్ యూనివర్శిటీ ఆఫ్ లియోన్ వంటి అనేక ప్రైవేట్ సంస్థలు విశ్వవిద్యాలయం అనే పేరును తమ మార్కెటింగ్ కోసం ఉపయోగిస్తున్నాయి.

చాలా ఉన్నత విద్యాసంస్థలు ప్రభుత్వ రంగంలోనివే వీటిని ఎక్కువగా రాష్ట్రాలు నిర్వహిస్తుంటాయి. వీటిలో పనిచేసే ప్రొఫెసర్లందరూ ప్రభుత్వ ఉద్యోగులే. సాధారణంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయలకు ప్రవేట్ రంగం లోని వాటికంటే ఎక్కువ గౌరవం, మన్ననా ఉంటుంది . 1972 నుంచి 1998 వరకు, ప్రభుత్వ విశ్వవిద్యా లయల్లో ట్యూషన్ ఫీజు అసలు ఉండేది కాదు. అయితే, అప్పటినుండి, కొన్ని రాష్ట్రాలు తక్కువ స్థాయిలో ట్యూషన్ ఫీజులను వసూలు చేస్తున్నాయి

దాదాపుగా విశ్వవిద్యాలయాలన్నీ ప్రభుత్వ రంగంలోనివే. ఎక్కువగా విద్య మంత్రిత్వ శాఖ నిధులు సమకూరుస్తుంది. డచ్ పౌరులు గాని, ఇతర హీరోపియన్ యూనియన్ దేశాల పౌరులు గాని తమ మొదటి బ్యాచ్లర్ డిగ్రీ లేదా మొదటి మాస్టర్ స్థాయి డిగ్రీ కోసం నమోదు చేసుకుంటే, విశ్వవిద్యాలయాంతో గాని, ప్రోగ్రాం తో గాని సంబంధం లేకుండా ఒకే ట్యూషన్ ఫీజు ఉంటుంది. 2015లో ఇది 1,951 యూరోలుగా ఉండేది. యూరోపియనేతర విద్యార్థులు, రెండవ బ్యాచిలర్ లేదా రెండవ మాస్టర్స్ డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులు లీగల్ స్కూల్ ఫీజు ను చెల్లించాలి. ఇందులో విద్యార్థి అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చును ప్రభుత్వం భరించదు. చదివే కోర్సును బట్టి ఈ ఫీజులు సంవత్సరానికి సుమారు 7000 నుండి 30,000 యూరోల వరకు ఉంటుంది. ప్రవేట్ తో సహ, అన్ని విశ్వవిద్యాలయాలను విద్యా మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తుంది

**9.0.ముగింపు:**

భారతదేశ విద్య చరిత్ర పుస్తకాన్ని . కె. కేశవరావు రాశారు. ప్రజాశక్తి ప్రచురితం చేసిన ఈ పుస్తకం పేపర్ బ్యాక్ రూపంలో ఉంటుంది భారత దేశ విద్య చరిత్ర పుస్తకం గురించి మరిన్ని వివరాలు: ఈ పుస్తకం తెలుగు భాషలో ఉంటుంది ఈ పుస్తకం 136 పేజీలు ఉంటుంది.

**10.0. పాద సూచికలు :**

1. కే కేశవరావు. భారతదేశ విద్య చరిత్ర ప్రాచీన కాలం నుంచి నేటి వరకు, పుట సంఖ్య_16

**11.0.ఆధార గ్రంధాలు:**

1. కె కేశవరావు , భారతదేశ విద్య చరిత్ర ప్రాచీన కాలం నుంచి నేటి వరకు తెలుగు అకాడమీ